
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 44 | బుధవారం 4 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

- జర్నలిస్టులకుహెల్మెట్ల పంపిణీ అభినందనీయం
- రవికాంత్ రమణ సేవలు అభినందనీయం
- జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్
- జర్నలిస్టుల సంక్షేమానికి తోడుగా ఉంటా
- మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ
- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగా రెడ్డి

## హెల్మెట్ ధరించండి..

# జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి





అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 4

వర్కింగ్ జర్నలిస్టులందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్ల ను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు మచ్చ రామలింగారెడ్డి నిత్యం - మిగతా2లో












## 'రాజ్యసభ' బరిలో హేమాహేమీలు

- అభ్యర్థుల జాబితాను ఖరారు చేసిన బీజేపీ
- మహారాష్ట్ర నుంచి ఖాళీ అవుతున్న ఏడు స్థానాలకు గాను బరిలోకి నలుగురు కీలక నేతలు
- 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ తన పట్టును నిరూపించుకునే దిశగా అడుగులు

రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాయడం సంచలనమైంది.

దీంతో నిజంగానే తెలంగాణ రాష్ట్ర ఖజానా నిల్ అయ్యిందా? అయితే రాహుల్ గాంధీకి 1000 కోట్లు ఇస్తానన్న రేవంత్ రెడ్డి వాటిని ఎలా చెల్లిస్తారన్న కిషన్ రెడ్డి మాట ఇప్పుడు వైరల్ గా మారింది.

# ఆర్థిక పరిస్థితి... ఏంటీ?




## సీఎం రేవంత్ రెడ్డి ఖాజానా నిల్ అనడంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గట్టి సవాళ్లు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిపై కేంద్రానికి డౌట్ వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఖాజానా నిల్ అనడంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గట్టిగానే సవాళ్లు చేశారు. కేంద్రం నిధులు ఇస్తున్న రాష్ట్ర ఖజానా ఖాళీ అంటున్న రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాయడం సంచలనమైంది. దీంతో నిజంగానే తెలంగాణ రాష్ట్ర ఖజానా నిల్ అయ్యిందా? అయితే రాహుల్ గాంధీకి 1000 కోట్లు ఇస్తానన్న రేవంత్ రెడ్డి వాటిని ఎలా చెల్లిస్తారన్న కిషన్ రెడ్డి మాట ఇప్పుడు వైరల్ గా మారింది.రాష్ట్ర ఖజానా 'నిల్' అంటూ రాజకీయ వేదికలపై వినిపిస్తున్న మాటలు ఇప్పుడు కొత్త కామెడీ ట్రాక్‌లా మారాయి. ఎన్నికల సమయంలో - మిగతా3లో



# మహిళలకు బీమా పథకం

- తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్..
- త్వరలో కొత్త పథకం..
- వారి బ్యాంక్ ఖాతాలోకి రూ.10 లక్షలు..
- మహిళలకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది
- త్వరలోనే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది
- ఇందుకోసం కొత్త బీమా పాలసీని తీసుకురానుంది

హైదరాబాద్

తెలంగాణలోని డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. త్వరలో కొత్త పథకాన్ని వీరి కోసం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే ప్రభుత్వం రుణాలు అందిస్తోన్న విషయం తెలిసిందే. స్వయం సహాయక సంఘాల మహిళల కోసం రుణ సౌకర్యంతో పాటు ప్రమాద బీమా అందిస్తోంది. అయితే రుణం తీసుకున్న మహిళ ప్రమాదవశాత్తూ మరణిస్తే.. కుటుంబంపై ఆ భారం - మిగతా3లో



## రాజ్యసభకు నితీశ్ కుమార్?

- నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లనున్నారా?
- నితీశ్ కుమార్ రేపు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయనున్నారని కథనాలు
- రాజ్యసభకు ఎన్నికయ్యాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారని ఊహాగానాలు
- కుమారుడు నిశాంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారని కథనాలు



## మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చు

- రక్షణ రంగ కాంట్రాక్టర్లతో డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్!
- రెండు రోజుల్లో అత్యవసర సమావేశం ఉండే అవకాశం
- ఇరాన్‌తో యుద్ధం కారణంగా తగ్గుతున్న క్షిపణులు, ఆయుధ సామాగ్రి
- ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై చర్చించనున్న ట్రంప్

## భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదగకుండా చేయడానికే



- అమెరికా అగ్రరాజ్య హోదాను నిలుపుకోవడానికి ప్రపంచ ఘర్షణలను ప్రోత్సహిస్తోంది
- 'సమీప భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాలుగా భారత్, చైనా, రష్యా, అమెరికా ఉంటాయి
- అయితే, భారత్ లేదా చైనా తనతో పాటు సమాన శక్తులుగా ఎదగడాన్ని అమెరికా జీర్ణించుకోదు.

# పర్షియన్ గల్ఫ్, ఒమన్ ప్రాంతాల్లో చిక్కుకున్న భారత నౌకలు

పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు 37 భారత నౌకలు నిలిచిపోయాయి. వీటిలో 1,109 మంది నావికులు ఉన్నట్లు కేంద్ర వర్గాలు తెలిపారు. వీటిలో కొన్ని నౌకలు ముడి చమురు, ాచీ+ని ఇండియన్? పోర్ట్?లకు రవాణా చేస్తున్నాయి. మరికొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయి. కాగా, హర్మూజ్ జలసంధి మూసివేయడంతో రవాణాకు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. భారత్ తన చమురు అవసరాల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 37 నౌకల్లో అత్యధిక శాతం ముడి చమురును, ఎల్?ఎన్?జీని తీసుకొస్తున్నాయి. మరికొన్ని నౌకలు పెట్రోలియం ఉత్పత్తులను తీసుకురావడానికి గల్ఫ్ దేశాల వైపు వెళ్తుండగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నౌకల రాకపోకలు ఆగిపోవడం వల్ల రాబోయే రోజుల్లో దేశీయంగా ఇంధన ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



### క్విక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు

సముద్ర మార్గాల్లో తీవ్రతను గమనించిన కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కేంద్ర షిప్పింగ్, ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విక్ రెస్పాన్స్ టీమ్?ను ఏర్పాటు చేశారు. ఇది వివిధ అథారిటీల మధ్య సమన్వయం చేస్తూ, నావికులు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ఈ టీమ్ అందించనుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) నిరంతరం షిప్పింగ్ కంపెనీలతో టచ్‌లో ఉంటూ నౌకల కదలికలను ట్రాక్ చేస్తుంది. నావికుల కుటుంబాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీల (ఆర్పీఎల్ఎస్) అందుబాటులోకి తెచ్చారు.

### భారత మిషన్లతో సన్నిహిత సమన్వయం

ఇదిలా ఉండగా, కేంద్రం నౌకాదళాన్ని కూడా అప్రమత్తం చేసింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు 'ఆపరేషన్ సంకల్ప్' వంటి చర్యలను వేగవంతం చేసే ఆలోచనలో ఉంది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ (×ఖీజ−×ూ=), గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా, హర్మూజ్? జలసంధి మూసివేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు కీలక మార్గమైన జలసంధి గుండా ప్రయాణించే చమురు ట్యాంకర్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని, ముఖ్యంగా ఇంధన సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేందుకు అమెరికా తనసైనిక శక్తిని ఉపయోగిస్తుందని ట్రంప్? పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని కాపాడటానికి అమెరికా తక్షణ చర్యలు చేపడుతుందని ఆయన వెల్లడించారు. యుద్ధం పరిస్థితుల్లో లేదా రాజకీయ అస్థిరత ఉన్న సమయాల్లో రవాణా నౌకలకు సాధారణ బీమా సంస్థలు రక్షణ కల్పించడానికి వెనుకాడతాయి. అయితే, దీన్ని దృష్టిలో ఉంచుకుని అధ్యక్షుడు ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికా ప్రభుత్వ రంగానికి చెందిన 'యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)' ద్వారా గల్ఫ్ ప్రాంతంలో ప్రయాణించే అన్ని నౌకలకు 'పొలిటికల్ రిస్క్ ఇన్సూరెన్స్' అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదగకుండా చేయడానికే

**న్యూఢిల్లీ:** భారత్‌తో పాటు చైనాను గ్లోబల్ పవర్స్‌గా ఎదగకుండా చేయడానికే తమ దేశంతో అమెరికా ఘర్షణలకు దిగుతోందని ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి (ఖమేనీ ప్రతినిధి) అన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో అబ్దుల్ మజీద్ ఇవాళ ఢిల్లీలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయం నుంచి భారత్‌కు ప్రత్యేక ప్రతినిధిగా అబ్దుల్ మజీద్ ఉన్నారు.

అమెరికా అగ్రరాజ్య హోదాను నిలుపుకోవడానికి ప్రపంచ ఘర్షణలను ప్రోత్సహిస్తోందని అబ్దుల్ మజీద్ ఆరోపించారు. "సమీప భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాలుగా భారత్, చైనా, రష్యా, అమెరికా ఉంటాయి. అయితే, భారత్ లేదా చైనా తనతో పాటు సమాన శక్తులుగా ఎదగడాన్ని అమెరికా జీర్ణించుకోదు. అందుకే దీన్ని అడ్డుకోవడానికి ఈ యుద్ధాలను ప్రేరేపించి అమెరికా తన ప్రపంచ ఆధిపత్యాన్ని కొనసాగించాలనుకుంటోంది" అని అబ్దుల్ మజీద్ చెప్పారు.




### అమెరికా ప్రారంభించిన యుద్ధమిది..

ఈ యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికా, ఇజ్రాయెల్ అని, ఇరాన్ కాదని అబ్దుల్ మజీద్ తెలిపారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నుంచి తమ దేశం తనను తాను రక్షించుకుంటోందని ఇరాన్ భద్రతాధికారి అలీ లారిజానీ కూడా ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. "మాపై దాడి చేసి మా పౌరులపై బాంబులు వేస్తున్నారు. మేము కేవలం మమ్మల్ని మేము రక్షించుకుంటున్నాం" అని చెప్పారు. యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికానే కాబట్టి దానిని ముగించాల్సింది కూడా ఆ దేశమేనని అబ్దుల్ మజీద్ తెలిపారు. వారు ఆపితే తాము కూడా ఆపుతామని ఆయన అన్నారు.

ఇరాన్ రెండు యుద్ధాలు ఎదుర్కొంటోందని అబ్దుల్ మజీద్ తెలిపారు. ఒకటి అమెరికా, ఇజ్రాయెల్‌తో సైనిక ఘర్షణ, మరొకటి నకిలీ వార్తల యుద్ధం అని అన్నారు. "అమెరికా, ఇజ్రాయెల్‌పై సైనిక యుద్ధాన్ని మేము ఎదుర్కోగలం. అయితే దీనికంటే పెద్ద మరో యుద్ధం జరుగుతోంది. అదే నకిలీ కథనాల యుద్ధం. ఈ యుద్ధంలో వారు నకిలీ వార్తలు సృష్టిస్తారు. ఇరాన్ ప్రజలు పాలన మార్పు కోరుకుంటున్నారని చెబుతారు" అని ఆయన అన్నారు. మొత్తానికి ఇతర దేశాల ఎదుగుదలను అడ్డుకోవడమే అమెరికా లక్ష్యమని, తద్వారా వాషింగ్టన్‌కు తన ఆధిపత్యాన్ని కొనసాగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# పశ్చిమాసియా యుద్ధంలోకి పాకిస్థాన్!

**ఇస్లామాబాద్:** పశ్చిమాసియా యుద్ధంలోకి తాము కూడా దిగే పరిస్థితి రావచ్చని పాకిస్థాన్ సంకేతాలు ఇచ్చింది. సౌదీ అరేబియాతో తమకు ఉన్న ద్వైపాక్షిక రక్షణ ఒప్పందాన్ని కారణంగా చూపింది. ఈ ఒప్పందం నాటోను పోలి ఉంటుంది. ప్రతీకార దాడుల్లో ఇరాన్‌ను లక్ష్యంగా పెట్టుకున్న గల్ఫ్ దేశాల్లో సౌదీ అరేబియా ఒకటి. సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించవద్దని ఇరాన్‌ను హెచ్చరించినట్టు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ చెప్పారు. సౌదీ అరేబియాతో తమకు రక్షణ ఒప్పందాన్ని ఉన్నట్టు ఇరాన్‌కు అర్థమయ్యేలా చేశానని దార్ అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించిన తర్వాత మొదలైన ఇరాన్ యుద్ధానికి కూడా ఈ రక్షణ ఒప్పందం వర్తిస్తుందని స్పష్టంగా తెలిపారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య మొదలైన ఘర్షణ ఇతర దేశాలనూ తాకిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలు, ఇంధన మౌలిక వసతులపై ఇరాన్ దాడులు చేసింది. మంగళవారం రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సీఐఏ ప్రధాన కార్యాలయం (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ప్రధాన కేంద్రం)పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఒక రోజు ముందు సౌదీ అరేబియాలోని అతిపెద్ద రిఫైనరీలలో ఒకటైన రాస్ తనూరా చమురు శుద్ధి కేంద్రంపై దాడి జరిగింది. దాంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి.



### ఇరాన్‌తో పాక్ చర్చలు

పాకిస్థాన్-సౌదీ అరేబియా మధ్య ఉన్న రక్షణ ఒప్పందం రియాద్‌పై ప్రభావం చూపిందని, భారీ దాడులు జరగకుండా చేసిందని దార్ చెప్పారు. ఇతర దేశాల కంటే సౌదీ అరేబియాపై దాడులు తక్కువగా జరిగాయని ఆయన తెలిపారు. దీనికి ప్రతిగా సౌదీ భూభాగాన్ని ఇరాన్‌పై దాడులకు వినియోగించరాదని హామీ ఇవ్వాలని టెహ్రాన్ కోరిందని దార్ తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో సౌదీ-పాక్ మధ్య కుదిరిన నాటో తరహా రక్షణ ఒప్పందం ప్రకారం.. ఒక దేశంపై దాడి జరిగితే అది ఇరు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. బుధవారం సౌదీ అరేబియా స్పందిస్తూ.. ఇరాన్ చేసిన దాడులపై ప్రతిస్పందించే హక్కు తమకు ఉందని స్పష్టం చేసింది. యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ అధ్యక్షతన అర్ధరాత్రి జరిగిన మంత్రివర్గ సమావేశం తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

### పాకిస్థాన్‌కు ప్రమాదకరం

ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధ విమానాలను మోహరించడం పాకిస్థాన్‌కు ప్రమాదకరం. ఇరాన్‌కు మద్దతు ఇచ్చే 4 కోట్ల షియా జనాభా పాకిస్థాన్‌లో ఉంది. గత వారం అమెరికా--ఇజ్రాయెల్ దాడుల్లో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించిన తర్వాత పాక్‌లో హింసాత్మక నిరసనలు జరిగాయి. ఈ హింసలో దాదాపు 35 మంది మరణించారు. అంతేగాక, అఫ్గానిస్థాన్‌లోని తాలిబాన్‌లతో సరిహద్దు ఘర్షణలో పాకిస్థాన్ నిమగ్నమై ఉంది. ఇలాంటి పరిస్థితిలో ఇరాన్‌తో పెట్టుకుంటే పాకిస్థాన్ సమస్యలు మరింత పెరుగుతాయి.

## హెల్మెట్ ధరించండి.. జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి




-మొదటిపేజీ తరువాయి



జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగు నింపాలని మంచో ఫెర్రర్ సూచించారుమీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల వెంకట రమణ మాట్లాడుతూ.. తన ట్రస్టు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్వ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్ షాకీర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు మొదటఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకట రమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## ఈ ఎన్నికల్లో విజిల్ మారుమోగుతుంది

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు, తనను ప్రేమించే వారికి భావోద్వేగమని ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికలు మిగతా పార్టీ వారికి సాధారణమే అన్నారు. తమకు మాత్రం ఒక భావోద్వేగమని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పార్టీ మేనిఫెస్టోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో ఢిల్లీ టీమ్ బీజేపీతో పాటు అన్ని జట్లను టీవీకే ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎల్ క్రికెట్‌లో తమిళనాడు చెన్నై సూపర్ కింగ్స్‌కు విజిల్ వేస్తే ఈ ఎన్నికల్లో టీవీకే విజిల్ గుర్తు మారుమోగుతుందని అన్నారు. ప్రజలకు తనతో ఉన్న అనుబంధాన్ని ఎవరూ విడదీయలేరని అన్నారు. ఈ సందర్భంగా తాను అధికారంలోకి వస్తే ఏమేం చేస్తానో హామీలు ఇచ్చారు. రెండెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతు బిడ్డల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. అయితే ఆ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదనే నిబంధనను కూడా ఆయన స్పష్టం చేశారు. ఉన్నత విద్య కోసం భారీగా ఖర్చు చేయలేని పేద కుటుంబాలకు సహకరించాలనేది తన ఉద్దేశమని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్‌కు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో ఐదు రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోన్న విషయం తెలిసిందే. మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అదే సమయంలో అమెరికా వద్ద ఉన్న క్షిపణి, ఆయుధ నిల్వలు తగ్గుతున్నట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ అత్యవసర సమావేశానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. రక్షణ రంగ కాంట్రాక్టర్లు, ఇతర ఉన్నతాధికారులను ట్రంప్ శ్వేతసౌధానికి ఆహ్వానించినట్లు అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై వారితో ఆయన చర్చించే అవకాశాలున్నాయి. రెండు రోజుల్లో ట్రంప్ వారితో భేటీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా అమ్ములపొదిలో భారీగా క్షిపణులు తగ్గిపోయినట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. ఆయుధ కర్మాగారాన్ని తిరిగి నింపడానికి రక్షణ శాఖ పెంటగాన్ చర్యలు తీసుకుంటున్నట్లు కథనాలు వచ్చాయి. ఇందుకు భారీ మొత్తంలో ఖర్చయ్యే అవకాశం ఉందని అంచనా వేశాయి. గత మూడు నాలుగేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం సాగుతోంది. ఉక్రెయిన్‌కు నాలుగేళ్లుగా అమెరికా ఆయుధాలు అందిస్తోంది. అమెరికా వద్ద ఆయుధాలు తగ్గిపోవడానికి ఇది కూడా కారణం.

## 'రాజ్యసభ' బరిలో హేమాహేమీలు..

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తోంది. మహారాష్ట్ర నుంచి ఖాళీ అవుతున్న ఏడు స్థానాలకు గాను నలుగురు కీలక నేతలను బరిలోకి దించుతున్నట్లు బుధవారం పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. ఈ జాబితాలో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, ప్రముఖ నేతలు మాయా చింతామన్ ఇవ్నతే, రాంరావు వాడ్కుటేలకు చోటు దక్కింది. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ తన పట్టును నిరూపించుకునే దిశగా అడుగులు వేస్తోంది. మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు సంబంధించి కూడా బీజేపీ తొమ్మిది మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. బీహార్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో పాటు శివేష్ కుమార్‌లను బరిలోకి దించారు. నితిన్ నబిన్ నియామకం పార్టీలో సరికొత్త చర్చకు దారితీసింది. గత జనవరిలో జె.పి. నడ్డా స్థానంలో బాధ్యతలు చేపట్టిన 45 ఏళ్ల నబిన్, బీజేపీలో మూడవ తరం నాయకత్వ ఎదుగుదలకు నిదర్శనంగా నిలిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ వంటి దిగ్గజాల మార్గదర్శకత్వంలో ఎదిగి, నేడు ప్రధాని మోదీ, అమిత్ షా నాయకత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన నబిన్, ప్రస్తుతం బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హర్యానాలో రాజ్యసభ అభ్యర్థిగా కర్నాల్ మాజీ ఎంపీ సంజయ్ భాటియాను పార్టీ ఎంపిక చేసింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితునిగా పేరున్న భాటియా, తనలాంటి సాధారణ కార్యకర్తకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉండటంతో భాటియా ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఇక అస్సాం నుంచి తెరష్ గోవాలా, జోగెన్ మోహన్; ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీ వర్మ, ఒడిశా నుంచి ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మన్మోహన్ సామల్, సుజిత్ కుమార్‌లను బీజేపీ అధిష్టానం నామినేట్ చేసింది.

# కేశినేని శివనాథ్‌పై తిరువూరు ఎమ్మెల్యే నిందలు ఆకాశంపై ఉమ్మి వేయటం లాంటివి.

**– తిరువూరు ఎమ్మెల్యే వైఖరిని తూర్పారబట్టిన సామాజిక బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య**

**అంకుశం న్యూస్ విజయవాడ మార్చి 4:** తిరువూరు నెమలి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవంలో తిరువూరు ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పూర్తిగా అభ్యంతరకరమైనదని, స్వామి వారికి అగౌరవమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. ఆలయ సంప్రదాయాలను తుంగలో తొక్కి, ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల్లో ఉన్న పట్టు వస్త్రాలను లాక్కొని, తిరిగి మళ్ళీ ఎంపీపై తప్పుడు ప్రచారం చేయటాన్ని తీవ్రంగా తూర్పారబట్టారు. బుధవారం విజయవాడలోని సామాజిక సంక్షేమ బోర్డు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు బి.కళ్యాణి, తిరువూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు దుబ్బాక వెంకటేశ్వరరావు, తిరువూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగుల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు మేకల వేణు, తెలుగు యువత నాయకులు పిట్టా చైతన్య, ఎస్సీ సెల్ నాయకులు పేరం భుజంగరావు, దళిత జేఏసి నాయకులు మామిడి సత్యం, వజ్రాల రవిశంకర్ తదితరుల ఆధ్వర్యంలో ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ 2025లో ఆలయ అధికారుల ఆహ్వానం మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, అప్పుడు తిరువూరు ఎమ్మెల్యే తలంబ్రాలు సమర్పించారని గుర్తు చేశారు. ఈ ఏడాది సాంప్రదాయం ప్రకారమే ఆలయ అధికారుల ఆహ్వానం మేరకు ఎంపీ వెళ్ళారని, ఎంపీ చేతుల్లో ఉన్న పట్టు వస్త్రాలను బలవంతంగా లాక్కొని, ఎమ్మెల్యే పరుగు తీశాడని చెప్పారు. ఆలయ ప్రతిష్టకు, స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎలాంటి విఘాతం కలగకూడదని ఎంపీ మౌనంగా ప్రజల మధ్య కూర్చుని కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించారని తెలిపారు. మొగున్ని కొట్టి మొగసాల కెక్కిన చందంగా ఎమ్మెల్యే నిజాలను దాచేసి ఆలయ అధికారులను బెదిరించి, తనపై ఎంపీ దౌర్జన్యంగా తన చేతిలో ఉన్న పట్టు వస్త్రాలను లాక్కున్నాడని ప్రచారం చేయటం అవాస్తవం అన్నారు. పదే పదే దళిత కార్డును అడ్డం పెట్టుకొని రక్షణ పొందే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు తిరువూరు ఎమ్మెల్యేకు తిరువూరు ఎల్లలు తెలియవని, ఎంపీ కృషితోనే ఎమ్మెల్యే గెలుపు సాధ్యమైందని చెప్పారు. వందల కొద్దీ దళిత నాయకులు ఉన్నా, తిరువూరు ఎమ్మెల్యే సీటు మీకు మాత్రమే ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 36 ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే, 33 నియోజకవర్గాలను కూటమి అభ్యర్థులే గెలిచారని, ఐనా తాను ఒక్కడినే దళితుడను అన్నట్టు ఎమ్మెల్యే నానా యాగీ చేయటం దారుణం అన్నారు. ఇప్పటికే తిరువూరు ఎమ్మెల్యే వ్యవహారం పార్టీ క్రమశిక్షణ సంఘం దగ్గర ఉందని, అధిష్టానం ఓపికను అవకాశంగా తీసుకొని పదేపదే ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలిగిస్తున్న తిరువూరు ఎమ్మెల్యేపై అధిష్టానం త్వరలో క్రమశిక్షణ చర్య తీసుకుంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి తోడ్పాటుగా లేకపోగా, వైసీపీ శ్రేణులకు ఉపయోగపడేలా రచ్చకెక్కి రాద్ధాంతం చేయటాన్ని దళితులు కూడా క్షమించరని బాలకోటయ్య ఎమ్మెల్యేకు హితవు పలికారు.



# జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

**– జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 4:** శ్రీ సత్యసాయి జిల్లాను ఆధ్యాత్మికంగా మరియు పర్యాటక రంగంలో ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సమగ్ర ప్రణాళికలు (Master Plan) సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ాూ. శ్యామ్ ప్రసాద్, IAS ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్, IAS తో కలిసి, విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణులతో కలిసి జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో విజయవాడ ూాూ ప్రతినిధులు ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ కుమార్ చిలకపాటి మరియు డాక్టర్ అర్పన్ పాల్ సింగ్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను వివరించారు:

పుట్టపర్తి పరిసర ప్రాంతాలను పర్యావరణ-ఆధ్యాత్మిక హబ్‌గా తీర్చిదిద్దడం. బుక్కపట్నం చెరువులో శ్రీ సత్యసాయి బాబా వారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పుట్టపర్తికి ఔటర్ రింగ్ రోడ్లు మరియు గ్రోత్ కారిడార్ల నిర్మాణంపై సాధ్యాసాధ్యాల అధ్యయనం.అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి మరియు గిన్నిస్ బుక్ రికార్డు పొందిన తిమ్మమ్మ మర్రిమాను ఖ్యాతిని ప్రపంచనికి చాటిచెప్పెల చర్యలు తీసుకోవడం. జిల్లాలోని చారిత్రక కట్టడాలు, దేవాలయాల పరిరక్షణ మరియు జిల్లా లోని సాంస్కృతిక చరిత్ర కట్టడాలు పర్యాటక అభివృద్ధి కృషి చేయలని జిల్లా కలెక్టర్ అదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి,పిడి డిఆర్ డిఎ, టౌన్ ప్లానింగ్ అధికారి (PUDA), దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్, పురావస్తు శాఖ అధికారులు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# జనగణన కార్యక్రమాన్ని బాధ్యత గా నిర్వహించాలి....- డిఆర్ఓ మలోలా

**అంకుశం ప్రతినిధి అనంతపురం , మార్చి 4:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోగత ఒకటిన్నర దశాబ్దం తర్వాత చేపడుతున్న జన గణన కార్యక్రమంలో జిల్లాలో బాధ్యతగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా సెన్సెస్ అధికారి మలోలా సూచించారు. బుధవారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో నిన్నటి నుండి జన గణన పై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో నేటి ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6 వరకు యూనివర్సిటీలోని సెంట్రల్ కంప్యూటర్ సెంటర్ బ్లాక్ లో అధికారులు, ముఖ్య సిబ్బందికి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డేటా సేకరణ కు సంబంధించి హైదరాబాద్ మరియు విజయవాడ నుండి సెన్సెస్ శిక్షణ బృందం సభ్యులు జాయింట్ డైరెక్టర్ జగన్నాథ్ మజ్ హి, చట్టి శ్రీనివాసులు, దివాకర్ బరిహ, మాస్టర్ ట్రైనర్ మోహన్ రమణ, దీపక్ భరద్వాజ్ దామోదర్ అమిత్ సింగ్ విష్ణు మాధవి బృందం ఆధ్వర్యంలో సులభతరంగా అర్థమయ్యే విధంగా జన గణన ప్రక్రియను పూర్తిస్థాయిలో చేపట్టాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సేకరించిన వివరాలను కంప్యూటర్ మెయింటనెన్స్ మేనేజ్మెంట్ సిస్టం (సీఎంఎంఎస్) ద్వారా 33 అంశాల పై నమోదు గురించి శిక్షణ కల్పించారు. అంతకుముందు డిఆర్ఓ మరియు జిల్లా సెన్సెస్ అధికారి మలోలా మాట్లాడుతూ ప్రస్తుతం ఈ జన గణన కార్యక్రమం గతం కంటే భిన్నంగా పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ప్రధాన సెన్సెస్ అధికారిగా ,జాయింట్ కలెక్టర్ అదనపు సెన్సెస్ అధికారిగా, డిఆర్ఓ జిల్లా సెన్సెస్ అధికారిగా కార్పొరేషన్ లో కమిషనర్ ప్రధాన సెన్సెస్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. మండల స్థాయిలో సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లు ఉంటారని తెలిపారు. మొదటి దశలో గ్రామ మ్యాపింగ్, ఇళ్ల జాబితా సేకరణ, ఆ తర్వాత జనాభా లెక్కింపు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మూడు రోజులు జరుగుతున్న శిక్షణా తరగతులలో ఎలాంటి సందేహాలుఉన్నాకూడావాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడే అవకాశం ఉందని పౌరులు కూడా తమ వివరాలు భయంగా నమోదు చేసుకునే సౌకర్యం ఉన్నట్లుపేర్కొన్నారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా లోపరహితంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే జిల్లాకుమంచి పేరు తీసుకురావాలని డిఆర్ఓ మలోలా కోరారు. అనంతరం డిజిటల్ విధానం ద్వారా నమోదు అవుతున్న వివరాల ప్రక్రియను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, సిపిఓ అశోక్, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజ నాయుడు, జడ్పీ సీఈవో శివశంకర్, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు , తాసిల్దారులు హరికుమార్ ,రాజా, సూపర్డెంట్ కోఆర్డినేషన్ యోగేశ్వరి దేవి, లు, డిప్యూటీ తాసిల్దారులు కనకరాజు మధుసూదనరావు, ఎస్వ గిరిధర్ ,ఏ ఎస్ ఓ లు ,టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సీతక్క కీలక ప్రకటన

త్వరలోని డ్వాక్రా మహిళలకు రుణ బీమా విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అలాగే మహిళలకు జీవిత బీమా కూడా కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఇక డ్వాక్రా మహిళలు అకాల మరణం పొందితే కుటుంబసభ్యులు రుణం చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం బ్యాంకులకు చెల్లిస్తుందన్నారు. త్వరలోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఇక డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. 2024లో ఈ పథకం ప్రారంభమవ్వగా.. ఇప్పటివరకు 231 క్లెయిమ్స్‌ను పరిష్కరించినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు ఉపయోగపడేలా అనేక కార్యక్రామలను చేపడుతున్నట్లు చెప్పారు. త్వరలోనే మరిన్ని కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. మహిళలకు తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్దంగా ఉంటుందని పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి చక్రస్నానం

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 4:** ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం చక్రస్నానం వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం 7.00 గం.లకు వసంతోత్సవం నిర్వహించారు. తదుపరి ఉదయం 10 గం.లకు స్నపన తిరుమంజనం నిర్వహించి అనంతరం వైభవంగా చక్నస్నానం చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకాలు చేశారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 07.00 గం.లకు తిరుచ్చి ఉత్సవం చేపట్టి రాత్రి 08.00 గం.లకు ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## జిల్లా స్థాయి వికసిత్ భారత్ పోస్టర్ ల ఆవిష్కరణ..

**– జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్**

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 05 :** అనంతపురం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (RIPER - అటానమస్) ఎన్.ఎస్.ఎస్ (NSS) విభాగం, మై భారత్ (MY Bharat) మరియు జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆవిష్కరించారు.



– ఈ సందర్భంగా విష్ణు చరణ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. యువతలో నాయకత్వ లక్షణాలను, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలను రైపర్ కళాశాల వేదికగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.లిఇప్పటికే 'మై భారత్' (MY Bharat) పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్న విద్యార్థులు (Registered Students) అందరూ మార్చి 5వ తేదీన ఉదయం నిర్ణీత సమయానికి RIPER కళాశాలలోని పోటీ వేదికకు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

– ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం డిడిఓ శ్రీనివాస్, రైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.పద్మనాభ రెడ్డి, రైపర్ వైస్ ప్రిన్సిపాల్ డా. జె.రవీంద్ర రెడ్డి, జేఎన్టీయూఏ ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.మమత, మై భారత్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బిసతి భరత్, మై భారత్ అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ సూపర్‌వైజర్ జి.శ్రీనివాసులు, రైపర్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.నాగశుభ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రావతి ముంపు బాధితులకు సాయం చేయండి

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 4:** ధర్మవరం నియోజకవర్గం చిత్రావతి ముంపు బాధితులకు ప్రభుత్వం నుండి ఇంతవరకు సాయం అందలేదని ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం పెద్దకోట్ల ముంపు బాధితుడు షేక్ మీరా సాబ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గతంలో ఒక్కో కుటుంబానికి రూ 30 వేలు చొప్పున సహాయం చేస్తాం అని అన్నారు. ఇంతవరకు ఎవరికీ ఈ సాయం అందలేదని ఇప్పటికైనా ఈ బడ్జెట్ లో పెట్టాలని ఆయన కోరారు.ముఖ్యం గా ఈ ముంపు బాదితులు పెద్ద గుడ్డం పల్లి, మాదలకుంట, మొగిలిచేట్లపల్లి ఎర్ర గుంట పల్లి చిన్న కోట్ల, పెద్ద కోట్ల గ్రామాలలోని ముంపు బాధితులకు ఈ సహాయం చేయాలని మైనార్టీ అసోసియేషన్ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ కు వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగిందని అన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు - ధర్మవరంలో విద్యార్థినులకు ఘనంగా 'సెల్ఫ్ డిఫెన్స్' శిక్షణ.



**అంకుశం న్యూస్ ధర్మవరం, మార్చి 04,:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ధర్మవరం పట్టణంలో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యపై ప్రత్యేక అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ధర్మవరం 2-టౌన్ సీఐ శ్రీ రెడ్డెప్ప గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా భద్రతకు పెద్దపీట వేస్తూ పలు కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు.



**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

ప్రాక్టికల్ ట్రైనింగ్: ప్రముఖ కరాటే మాస్టర్ ఇనాయతుల్లా గారి పర్యవేక్షణలో సుమారు రెండు గంటల పాటు బాలికలకు, విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) పద్ధతులపై శిక్షణ ఇచ్చారు.

**కీలక మెళకువలు:** ఆపద సమయంలో నిందితుల నుండి ఎలా తప్పించుకోవాలి, శారీరక బలం కంటే తెలివితేటలతో ఎలా ఎదురుదాడి చేయాలి అనే అంశాలపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు.

పోలీస్ అధికారుల సందేశం: ప్రస్తుత సమాజంలో మహిళల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రతి మహిళ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని అధికారులు సూచించారు.

**పాల్గొన్న ముఖ్యులు:** ఈ కార్యక్రమంలో డీఎంఎం 2-టౌన్ ఎస్ఐ శ్రీ వీరేష్, డీఎంఎం రూరల్ ఎస్ఐ శ్రీ రాజశేఖర్, పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు కళాజ్యోతి గర్ల్స్ హై స్కూల్, పద్మావతి డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి డీఎంఎం సబ్ డివిజన్ శక్తి టీమ్-1 సభ్యులు ఎం. రవీంద్ర నాయక్ మరియు గౌరీ సుంకమ్మ తమ సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

## రాజ్యసభకు నితీశ్ కుమార్?

నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారా? అనే చర్చ జాతీయ మీడియాలో జోరుగా సాగుతోంది. ఆయన రాజ్యసభకు వెళ్లనున్నారని, ఆ తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేస్తారనే ఊహాగానాలు బీహార్ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. నితీశ్ కుమార్ రేపు పార్లమెంటు ఎగువ సభకు నామినేషన్ దాఖలు చేయనున్నారని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా బుధవారం ఢిల్లీ నుంచి పాట్నాకు వచ్చి నితీశ్ కుమార్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కూడా ఢిల్లీ నుంచి పాట్నాకు వచ్చినట్లు తెలుస్తోంది. బీహార్‌లో జరుగుతున్న పరిణామాలు నితీశ్ కుమార్ రాజ్యసభకు వెళతారని, ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారనే ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే ఆయన తర్వాత ఎవరు అనే చర్చ సాగుతోంది. ఆయన కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి రానున్నారని, త్వరలో జేడీయూ ఈ అంశంపై ప్రకటన చేస్తుందని బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ ఇప్పటికే వెల్లడించారు. తన కుమారుడు రాజకీయల్లోకి రావడానికి నితీశ్ కుమార్ కూడా అంగీకరించారని అంటున్నారు. నిశాంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. బీహార్‌లో ఎన్డీయేకు 202 సీట్ల బలం ఉండగా, ఒక రాజ్యసభ సీటు గెలవడానికి 41 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఎన్డీయే కూటమి 4 నుంచి ఐదు సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది.

# జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా

**- ఆర్డిటి ఫెర్రర్ కుటుంబం స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు**

**- మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ**

**- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు**






**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 4 :** జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా ఆర్డిటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఆర్డిటి ఫెర్రర్ కుటుంబం పూర్తిగా తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నానని మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ అన్నారుజిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జర్నలిస్టుల సంక్షేమం కోసం మీనాక్షమ్మ ఫౌండేషన్ రాబోవు రోజుల్లో పని చేస్తుందని అందరికీ సేవ చేయాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ అన్నారు ఆర్ డి టి ఫెర్రర్ కుటుంబ సభ్యుల స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలను చేస్తున్నామని రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నిరుపేదలకు 2950 కి పైగా కంటి ఆపరేషన్లను చేయడం జరిగిందని నిత్యం ఏదో విధంగా సేవ చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని రవికాంత్ రమణ అన్నారు

వర్కింగ్ జర్నలిస్టులందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని రవికాంత్ రమణ సూచించారు. మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్ల ను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో



జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు మచ్చ రామలింగారెడ్డి నిత్యం జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగు నింపాలని మంచో ఫెర్రర్ సూచించారుమీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ మాట్లాడుతూ.. తన ట్రస్టు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్వ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్ షాకీర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు మొదటఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని



వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్ వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకట రమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రసూల్ హరి కుళాయి స్వామిదాదు శ్రీకాంత్ బాలు మారుతి రాము మల్లికార్జున త్యాగరాజ్ హరికృష్ణ లక్ష్మీనారాయణ రెడ్డి వేణుగోపాల్ గురుస్వామి వెంకట్ జిలాన్ ఇతరజిలాన్పెద్ద ఎత్తున ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తాం




**- స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం**

**- ఆంధ్ర ప్రీమియర్ లీగ్-5 తొలి మ్యాచ్ మంగళగిరి స్టేడియం లోనే ప్రారంభం**

**- రెండు నెలలలో స్టేడియంను పూర్తిగా ఆధునికరిస్తాం**

**- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ కార్యదర్శి సానా సతీష్ బాబు**

**అంకుశం ప్రతినిధి అమరావతి మార్చి 4 :**ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్కు అనుబంధంగా ఉన్న మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అనేక అంతర్జాతీయ మ్యాచులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామనిస్పోర్ట్స్ తీర్చి దిద్దనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు , ఎంపీ కేశినేని శివనాద్ కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు. మంగళగిరి స్టేడియాన్ని బుధవారం కేశినేని శివనాద్ (చిన్ని), సానా సతీష్ బాబు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ....మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని అధునాతన స్టేడియం గా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అమరావతిలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రానుందన్నారు. మంగళగిరి స్టేడియాన్ని లీగ్ మ్యాచ్లు, డొమెస్టిక్ మ్యాచులు ఆడే విధంగా ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2026 ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ - 5 త్వరలో రాష్ట్రంలో ప్రారంభం కానుందనీ,విశాఖపట్నం, మంగళగిరి, కడప స్టేడియాలలో మ్యాచ్లు జరగనున్నాయన్నారు. ఏపీఎల్ తొలి మ్యాచ్ జూన్ మూడో తేదీన మంగళగిరిలో జరగనుందన్నారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) తొలి మ్యాచ్ ప్రారంభం నాటికి మంగళగిరి స్టేడియం ను ఆధునికరించేందుకు ఈరోజు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖపట్నం స్టేడియాన్ని 45 రోజుల్లో పూర్తిగా ఆధునికరించామని, అదేవిధంగా రానున్న రెండు నెలలలో ...మే నెల నాటికి మంగళగిరి స్టేడియం ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఆధునికరించిన స్టేడియాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, స్థానిక శాసన సభ్యులు గా ఉన్న మంత్రి శ్రీ నారా లోకేష్



చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్టేడియంలో అత్యంత సౌకర్యవంతంగా మ్యాచులను వీక్షించేందుకు ప్రేక్షకులకు వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రూ. 5 కోట్ల రూపాయల వ్యయంతో-ాూాా సీజన్ నిమిత్తం లైట్లు, స్టాండ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంగళగిరి స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందుతుందన్నారు. గౌరవ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో స్టేడియం దగ్గర రైల్వే ట్రాక్ పై ఆర్ఓబి సమకూరుతోందన్నారు. ఆధునికరించిన స్టేడియం ప్రారంభం నాటికి స్టేడియం దగ్గర రోడ్డు మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పక్షాన గౌరవ మంత్రి నారా లోకేష్ ను కోరనున్నట్లు వివరించారు.

మంగళగిరి స్టేడియాన్ని రానున్న కాలంలో కేవలం క్రికెట్ మ్యాచులకే కాకుండా అన్ని రకాల స్పోర్ట్స్ ఆడుకునేలా స్పోర్ట్స్ కు కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. మంగళగిరి స్టేడియం-ాూాా కు ప్రధాన కేంద్రంగా మారానుందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ..మంగళగిరి క్రికెట్ స్టేడియం ను స్పోర్ట్స్ సెంటర్ గా తీర్చిదిద్దే ప్రణాళికతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉందన్నారు. రాష్ట్రంలోనే ప్రధానమైన స్పోర్ట్స్ హబ్ గా మంగళగిరి స్టేడియం తయారు కానుందన్నారు. 45 - 60 రోజుల వ్యవధిలో స్టేడియం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని చెప్పారు. Apశ్రీ మ్యాచులు ఈ స్టేడియం నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. సుమారు 100 నుంచి 150 మంది క్రీడాకారులు బస చేసేలా, వైద్యులు, ఫిజియోథెరపిస్టులు స్టేడియంలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. మూలపాడు స్టేడియాన్ని కూడా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ గా తీర్చిదిద్దే ఆలోచనతో ఏసీఏ ఉందన్నారు. మూలపాడు లో ఇప్పటికే రెండు గ్రౌండ్ లు ఉన్నాయనీ, ములపాడు స్టేడియంలో నూతనంగా అదనంగా 50 రూములు క్రీడాకారుల సౌకర్యార్థం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో........ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (coo ) గిరీష్ డోంగ్రే, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (సి ఏ ఓ) జై కిషన్, సి ఎఫ్ ఓ డి. విజయభాస్కర్, జీఎం గేమ్ డెవలపర్ ఎంఎస్ కుమార్, జీఎం గ్రౌండ్స్ డి శివకుమార్, ఏసీ ఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇది మనిషి సృష్టించిన విషాదం..

కామెంట్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి. ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచివేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

## బీసీలను అభివృద్ధి చేసింది చంద్రబాబు

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అంకుశం ప్రతినిధి అమరావతి : 'మార్చి 4:** అయిదేళ్లలో వెనుకబడిన తరగతులకు జగన్ చేసింది శూన్యం, బీసీలకు పునాదులు మేమే... వారిని అభివృద్ధి చేసింది కూడా మేమే..'అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. 2014-19లో వడ్డెర్లకు, రజకులకు, మత్స్యకారులతో ఇతక బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తున్నామని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 పథకాలను ప్రారంభించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. త్వరలో ప్రారంభించబోయే ఆదరణ 3.0లో వడ్డెర్లకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లకు మైనింగ్ లీజు కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు, సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని, వాటికి సంబంధించిన ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద ఉన్నాయని తెలిపారు. సముద్రంలో చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులకు(పల్లెకారులు) ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇలా రాష్ట్రంలో ఉన్న 1.20 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. మత్స్య కారులు చేపల వేట సమయంలో ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షల వరకూ బీమా చెల్లిస్తున్నామన్నారు. మత్స్యకారుల మర పడవులకు వినియోగించే లీటర్ డీజిల్ పై రూ.9లు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. మత్స్య కారుల పిల్లల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నామన్నారు. మత్స్య కారుల పడవలు మరమ్మతులకు రూ.30 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు.

**ఆదరణ 3.0లో రజకులకు వాషింగ్ మెషిన్లు**

దేశంలో మొట్టమొదటిసారిగా 2014-19 మధ్య రజకల ఆర్థిక వృద్ధి కోసం ధోబి ఘాట్లు నిర్మించిన ఘనత సీఎం చంద్రబాబుదేని మంత్రి సవిత తెలిపారు. రాబోయే ఆదరణ 3.0 పథకంలోనూ రజకులకు వాషింగ్ మిషన్లు, ఆధునిక పరికరాలు అందజేయబోతున్నామన్నారు. వడ్డెర్లను, మత్స్యకారులను, రజకులను, వాల్మీకీలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చే అంశం పరిశీలిస్తున్నామని, ఆయా కమిటీల నివేదికలు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జాబితాలో కొత్త కులాలను చేర్చే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని, ఈ విషయం సభ్యులకు కూడా తెలుసని మంత్రి సవిత తెలిపారు.

## మరింత విశ్వాసం కల్పించేలా వైద్య సేవలు :

**- టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్**




**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 4:** తిరుమల శ్రీవారు, శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం దర్శనార్థం విచ్చేసే భక్తులు అనుకోకుండా అనారోగ్యానికి గురైన సందర్భాల్లో వారికి మరింత విశ్వాసాన్ని కల్పించే విధంగా సమగ్ర వైద్య సేవలు అందించాలని టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్



సూచించారు. తిరుచానూరులోని టిటిడి ఉచిత వైద్యశాలను, అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలో 7 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు, 5 డిస్పెన్సరీల ద్వారా భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. తిరుచానూరు తోళ్లప్ప గార్డెన్‌లోని టిటిడి ఉచిత వైద్యశాలలో ఆలయ సమయాలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం 5 నుండి 10 పడకలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తిరుచానూరులో రోజుకు సుమారు 100 నుండి 150 మంది ఔట్‌పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని, మరింత మందికి నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అత్యవసర సమయాల్లో చిన్నపాటి వైద్య సహాయం కూడా రోగులకు అపారమైన ధైర్యాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన మందులతో పాటు, మరింత మనోధైర్యాన్ని కలిగించే సేవలను అందించాలని కోరారు. అనంతరం అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అలిపిరి కేంద్రంలో గ్లోబల్ హాస్పిటల్స్ గ్రూప్, చెన్నై వారు మానవ వనరులను అందిస్తుండగా, అవసరమైన ఔషధాలను టిటిడి సరఫరా చేస్తోందని తెలిపారు. తిరుమలకు చేరే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన మందులను సమృద్ధిగా నిల్వ ఉంచాలని ఆదేశించారు. భక్తులు అనుకోకుండా అనారోగ్యానికి గురైనపుడు వారికి తక్షణం వైద్య సేవలు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వెంట సిఎంవో డా. కుసుమ కుమారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సుహర్లత, వైద్యుడు డా. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కల్యాణ వేంకటరమణుడి రథోత్సవం



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 4:** ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు పుంగనూరు శ్రీ కల్యాణ వేంకట రమణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం 09.00 గం.లకు స్వామి వారు



రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటలకు మేష లగ్నంలో స్వామివారు రథారోహణం చేశారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా రథోత్సవం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. అనంతరం మధ్యాహ్నం 12.45 గం.లకు మిధున లగ్నంలో చక్రస్నానం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. సాయంత్రం 06.00 గం.లకు ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంతో శ్రీ కల్యాణ వేంకట రమణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.